క్లుప్తంగా

జాకేరులో నేత్రవైద్య శిబిరం



వృద్ధులకు కంటిపరీక్షలు చేస్తున్న ఆప్తాలమిక్ ఈశ్వరరావు

వేపాడ: వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని జాకేరు గ్రామంలో శనివారం నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. 32 మంది వృద్ధులకు ఆప్తాలమిక్ ఈశ్వరరావు నేత్రపరీక్షలు చేసి అయిదుగురిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. అవసరమైన వారికి కళ్ల అద్దాలు ఉచితంగా అందజేయనున్నారు. సర్పంచ్ బుద్ధా చిన్నమ్మ, గ్రామపెద్ద బుద్ధా అప్పలనాయుడు, ఏఎస్ఎం లక్ష్మి, ఆశ వర్కర్ గౌరీ, వలంటీర్లు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన



వేతనదారులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ పట్నాయక్

వేపాడ: మండలంలోని రామస్వామిపేటలోని చెరువులో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ పట్నాయక్ శనివారం పరిశీలించారు. వేతనదారులతో ఆయన మాట్లాడుతూ వేతనదారులు రెండు పూటలూ పనులకు హాజరు కావాలని సూచించారు. వేతనాలు ఎప్పటికప్పుడు అందుతున్నాయా లేదా, ఏమైనా సమస్యలున్నాయా అని వేతనదారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఉపాధి ఈసీ దేముడునాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నారు.

రూ.2లక్షలతో సీసీ కాలువ నిర్మాణం



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ వెంకటనరసమ్మ

చీపురుపల్లి: పట్టణంలోని ఆంజనేయపురంలో వీధి కాలువ నిర్మాణానికి ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిషత్ నిధులు రూ.2 లక్షలతో వీధి కాలువ నిర్మిస్తున్నామని చెప్పారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, పతివాడ రాజారావు, గిరడ రాందాసు, నిమ్మలవలస సర్పంచ్ అధికార్ల శ్రీనుబాబు, మీసాల శ్రీను, దాలయ్య, మంగళగిరి శ్రీను, ఎల్.ప్రభాత్ పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ



వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన

చీపురుపల్లి: కర్లాం పంచాయతీలోని శ్రీ ఉమా మల్లికార్జునస్వామి ఆలయంలో నిర్వహించనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈనెల 18న శివరాత్రి రోజున ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవం, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. కర్లాం పంచాయతీ వైఎస్సార్‌సీపీ నాయకులు బాణాన శ్రీనివాసరావు, బాణాన రమణ, మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు పాల్గొన్నారు.

గుర్రాల పరుగు పోటీలు



దౌడు తీస్తున్న గుర్రం

వేపాడ: మండలంలోని కుమ్మపల్లిలో గ్రామదేవత ముత్యాలమ్మ తీర్థం సందర్భంగా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శనివారం గుర్రాల పరుగు ప్రదర్శన నిర్వహించారు. విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాలకు చెందిన 14 గుర్రాలు పోటీల్లో పాల్గొన్నాయి. మొదటి ఆరు స్థానాల్లో నిలిచిన గుర్రాలకు సంబంధించిన యజమానులకు డీసీసీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, గ్రామపెద్దలు నౌడు శ్రీను తదితరులు నగదు బహుమతులు అందజేశారు.

వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయండి

చీపురుపల్లి: పట్టణంలోని జి.వి.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకింగ్, రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌ను మాజీ ఎమ్మెల్యే గద్దే బాబూరావు కోరారు. కళాశాల మైదానంలో వాకర్స్, వ్యాయామం చేస్తున్న యువతతో కలిసి ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌ను శనివారం ఆయన కలిశారు.రోజూ వందలాది మంది కళాశాల మైదానంలో వ్యాయామం, వాకింగ్, రన్నింగ్ చేస్తున్నారని, వారి కోసం వాకింగ్, జాగింగ్ ట్రాక్ ఏర్పాటుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు.

పేదలకు పెత్తందారులకు మధ్యనే ఎన్నికలు

- టీడీపీ, ఎల్లో మీడియా కుట్రలను తిప్పి కొట్టాలి
- గృహసారథులు, కన్వీనర్ల సమావేశంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, వేదికపై ఎంపీ బెల్లాన

చీపురుపల్లి: 2024లో పేదలు, పెత్తందారులకు మధ్యనే ఎన్నికలు జరగనున్నాయని అందులో పేదల పక్షాన నిలబడిన వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో చీపురు పల్లి మండల సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు అధికారంలో ఉన్న టీడీపీ పేదలను పట్టించుకోకుండా పెత్తందారుల కోసమే పని చేసిందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం పేదలకు ఇచ్చిన మాట ప్రకారం తన మూడున్నర పాలనలోనే 98 శాతం హామీలు నెరవేర్చారని, ఈ ఘనత దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రికీ లేదన్నారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు పేదలకు ఇచ్చే పథకాల్లో సైతం లంచాలు తీసుకునేవని గుర్తు చేశారు. కానీ సీఎం జగన్ తీసుకువచ్చిన గ్రామవలంటీర్ వ్యవస్థ ద్వారా ఒక్క రూపాయి అవినీతీ లేకుండా, పార్టీలకతీతంగా అర్హులందరికీ పారదర్శకంగా పథకాలు అందుతున్నాయని చెప్పారు. సీఎం జగన్ పేదల పక్షాన నిలబడడం చంద్రబాబు, పచ్చ మీడియాకు ఇష్టం లేదని, అదే పనిగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, వారి దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని గృహసారథులు, కన్వీనర్లకు సూచించారు. అంతా సమన్వయంతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. త్వరలో వైఎస్సార్ ఆసరా మూడో విడత సహకారం అక్క, చెల్లెమ్మలకు అందించనున్నట్లు చెప్పారు. 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమాన్ని ప్రతీ ఇంటికి చేరవేయాలని సూచించారు.

టీడీపీ హయాంలో దోపిడీ, దళారీ వ్యవస్థ......

టీడీపీ ప్రభుత్వం హయాంలో జన్మభూమి కమిటీల ద్వారా దోపిడీ, దళారీ వ్యవస్థలు రాజ్యమేలాయని అందుకు ఆ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రోత్సాహాన్ని అందించారని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. రాష్ట్రంలో టీడీపీ పని అయిపోయిందని, లోకేష్ పాదయాత్ర జబర్దస్త్ కార్యక్రమాన్ని తలపిస్తోందని ప్రజలు చర్చించుకుంటున్నట్లు చెప్పారు. చంద్రబాబుకు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేందుకు జన సేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రయత్నిస్తున్నారని అన్నారు. సంక్షేమ క్యాలెండర్‌ను ప్రవేశపెట్టిన ఘన త ఇంతవరకు జగన్‌కు తప్ప దేశంలో ఏ ముఖ్యమంత్రికి లేదన్నారు. 2014లో అబద్ధాలు చెప్పి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవి దక్కించుకున్నారని, ఆయనలా అబద్ధాలు చెప్పే అలవాటు జగన్‌మోహన్ రెడ్డికి లేదని, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నా రని చెప్పారు. అనంతరం గృహ సారథులకు కిట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ ఇప్పిలి వెంకటనర్సమ్మ, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ బెవర ఉమ, సర్పంచ్ మంగళగిరి సుధారాణి, మండల జగనన్న సచివాలయ కన్వీనర్ సువ్వాడ అప్పలనాయుడు, నాయకులు కె.వి.సూర్యనారాయణరాజు, ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, పతివాడ రాజారావు, కరిమజ్జి శ్రీనివాసరావు, దన్నాన జనార్దనరావు, ఇప్పిలి గోవింద, ఇప్పిలి తిరుమల పాల్గొన్నారు.

సంక్షేమం,అభివృద్ధిని ఇంటింటికీ వివరించండి

- జేసీఎస్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ ఎ.హర్షవర్ధన్‌రెడ్డి



మాట్లాడుతున్న జేసీఎస్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ హర్షవర్ధన్ రెడ్డి, వేదికపై ఎమ్మెల్యే కడుబండి, ఎమ్మెల్సీ రఘురాజు

లక్కవరపుకోట : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, చేపడుతున్న అభివృద్ధిని ఇంటింటికీ వివరించాలని జేసీఎస్ (జగనన్న సచివాలయం కన్వీన ర్) రాష్ట్ర కో–ఆర్డినేటర్ ఎ.హర్షవర్ధన్‌రెడ్డి గృహసారథులు, సచివాలయ కన్వీనర్లకు సూచించారు. మండల కేంద్రానికి సమీపంలోని శాంభవీ లేఅవుట్‌లో సచివా లయ కన్వీనర్లు, గృహసారథుల సమావేశం శనివారం నిర్వహించారు. అతిథిగా హాజరైన హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలో పని చేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. 2024 ఎన్నికల్లో మళ్లీ పార్టీ విజయం సాధించేలా అంతా కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ గాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సాకారమైందన్నారు. గత ప్రభుత్వంలో పథకాల కోసం, ఏమైనా పనులు జరగాల న్నా జన్మభూమి కమిటీలు, టీడీపీ నాయకులకు లంచాలు ఇవ్వాల్సి ఉండేదని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అవినీతిరహిత పాలన సాగు తోందన్నారు. నియోజకవర్గ ప్రజలకు గడిచిన మూడున్నరేళ్లలో వివిధ పథకాల ద్వారా రూ.900 కోట్లు అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి జల్‌జీవన్ మిషన్ పథకం నిధులు రూ.216 కోట్లు మంజూరయ్యాయని, ఇవన్నీ ప్రజలకు వివరించాలని సూచించారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు తైనాల విజయ్‌కుమార్ మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు,గృహసారథులు, నాయకులు సమన్వయంతో పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ ఆవాల శ్యామల, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ యడ్ల కిశోర్,నాయకులు కూరాకుల సూర్యారావు,దేగల సాయిలక్ష్మి వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలన

- ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

బొండపల్లి: రాష్ట్రంలో అవినీతి రహిత పాలన సాగుతోందని, పేదలు ఆర్థికాభివృద్ధి సాధించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమీపంలోని మండలంలోని గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో శనివారం సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. నాడు–నేడు పథకంలో భాగంగా కోట్ల రూపాయలు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఆస్పత్రులను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని వివరించారు. రూ.16 కోట్లతో గజపతినగరంలో 100 పడకల ఆస్పత్రి నిర్మిస్తున్నామని, అలాగే నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే తారురోడ్లు నిర్మాణాలు జరిగాయని చెప్పారు. జాతీయ రహదారి–26 విస్తరణ, గజపతినగరం పట్టణంలో రోడ్డు విస్తరణ పనులకు రూ.160 కోట్లు మంజూరు చేసేలా కృషి చేశామని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి పనైనా చేశారా అని ప్రతి పక్షాలను ప్రశ్నించారు. అప్పటి టీడీపీ ఎమ్మెల్యే ప్రతీ పనికి, ప్రతీ ఉద్యోగానికి రేటు కట్టి దోచుకున్న విషయం ప్రజలు ఇంకామరిచిపోలేదని చెప్పారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వహయాంలో, వైఎస్సార్‌సీపీ అధికారంలో కి వచ్చాక జరిగిన అభివృద్ధి పనులపై బహిరంగ చర్చకు రావాలని ప్రతిపక్ష పార్టీ నాయకులకు సవాల్ విసిరారు. గత టీడీపీ పాలనకు, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనకు తేడాలను ఈనెల 11 నుంచి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని గృహసారథులు, సచివాలయ కన్వీనర్లకు సూచించారు. ఎంపీపీ చల్ల చలం నాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.వి.ప్రభాజీరాజు, ఎం.నారాయణమూర్తిరాజు, పార్టీ మండల కన్వీనర్ ఈదుబిల్లి కృష్ణ, మండల జేసీఎస్ కన్వీనర్ పల్లి రఘు, మాజీ ఎంపీపీ బండారు బంగారం, నాయకులు తాళ్లపూడి కృష్ణ, బొద్దల చిన్నంనాయుడు,వైస్ ఎంపీపీ గొండేల ఈశ్వరరావు ,గొల్లు సతీష్ పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలి



టాలెంట్ టెస్ట్‌లో ప్రథమస్థానం సాధించిన విద్యార్థికి నగదు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

కొత్తవలస: విద్యార్థులు చదువులో పోటీతత్వం అలవర్చుకోవాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సూచించారు.స్థానిక ప్రగతి విద్యాసంస్థల ఆధ్వ ర్యంలో గత నెలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన నియోజకవర్గస్థాయి టాలెంట్ టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి, జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ప్రతి ఒక్కరికీ 10 వతరగతి కీలకమైనదని, ఇక్కడ ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యరంగానికి ఎక్కువ నిధులు ఖర్చు చేస్తోందని, ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగించుకుని చక్కగా చదువు కోవాలని సూచించారు. ప్రగతి విద్యా సంస్థల డైరెక్టర్ వనం శ్రీనివాస రావు మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్‌కు వెయ్యి మంది విద్యార్థులు హాజరయ్యారని చెప్పారు. మొదటి స్థానంలో నిలిచిన వి.శ్యామ్‌దినేష్‌కు రూ.6 వేలు, ద్వితీయస్థానంలో నిలిచిన జి.లక్ష్మీప్రసాద్‌కు రూ.4 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన జె.రోషన్‌కుమార్ రూ.3 వేలు చొప్పున నగదు బహుమతి అందించామని తెలిపారు. అనంతరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన మోడల్ పేపర్లను ఆవిష్కరించారు. గనిశెట్టిపాలెం సర్పంచ్ ఈశ్వరరావు, కళాశాల కో–డైరెక్టర్లు వి.రమాదేవి, గొంప అయ్యన్న, ప్రిన్సిపాళ్లు చంద్రశేఖర్, వి.అప్పలనాయుడు, నాయకులు మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాలకు టీకాలు



పశువైద్యాధికారికి టీకాల కిట్ అందజేస్తున్న ఎంపీపీ సింహాద్రిఅప్పలనాయుడు

దత్తిరాజేరు: పెదకాద రైతు భరోసా కేంద్రం వద్ద పశువైద్యశాఖ ఏడీఏ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గొర్రెలు,మేకలకు పారుడు వ్యాధి నివారణ టీకాలు శనివారం వేశారు. కార్యక్రమాన్ని ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు ప్రారంభించారు. వెటర్నరీ అసిస్టెంట్లకు టీకాకిట్లు అందజేశారు. ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు. వైద్యాధికారి దినేష్, సర్పంచ్, ఉపసర్పంచ్‌లు గుజ్జ, మంగ, సామిరెడ్డి ఈశ్వరరావు, వైస్ ఎంపీపీ బి.అప్పలనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు సుమల శ్రీను, ఎంపీటీసీ ఎస్.సత్యం పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ధ్యేయం



పథకాలను వివరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని, వారి కోసం సీఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, వైస్ ఎంపీపీలు గుడివాడ శ్రీరాములనాయుడు, రామకృష్ణరాజు అన్నారు. గరివిడి మండలం బొండపల్లి గ్రామంలో మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శనివారం 'గడప గడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించి వారి సమస్యలు తెలుసుకున్నారు.ఎంపీడీఓ జి.భాస్కరరావు, స్థానిక సర్పంచ్ సాకేటి స్వప్న, ఎంపీటీసీ రాములప్పమ్మ, పీఏసీఎస్‌ల అధ్యక్షులు ఎలకల అప్పలనాయుడు, లెంక శ్రీరాములు, నాయకులు పొన్నాడ కుమార్, గేదెల శంకరరావు, గుడివాడ తమ్మినాయుడు, ఎల్లంటి పోలీస్‌నాయుడు, జగదీష్, పలువురు అధికారులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సామూహిక గృహప్రవేశాలకు సిద్ధంకండి



వేపాడ: రామస్వామిపేటలో నిర్మాణం పూర్తయిన ఇంటివద్ద అధికారులు, నాయకులు

వేపాడ: ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేసి సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం కావాలని గృహ నిర్మాణ శాఖ డీఈఈ శ్రీనివాసన్ లబ్ధిదారులకు సూచించారు. హౌసింగ్‌డేలో భాగంగా రామస్వామిపేట, పి.కె.ఆర్.పురం గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలను మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శనివారం పరిశీ లించారు. డీఈఈ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక, రాయితీపై సిమెంట్ అందిస్తోందని, బిల్లులను నిర్మాణ దశల ఆధారంగా ఎప్పటికప్పుడు చెల్లిస్తోందని చెప్పారు. ఇంకా అవసరమైతే ఐకేపీ ద్వారా రుణం పొందవచ్చని తెలిపారు. పి.కె.ఆర్‌పురంలో 24 ఇళ్లు మంజూరు కాగా 8 నిర్మా ణాలు పూర్తయ్యాయని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని, రామస్వామిపేటకు 26 మంజూరు కాగా 9 పూర్తయ్యాయని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయ ని అధికారులు తెలిపారు. సర్పంచ్‌లు వడ్డమాని శర్మ, ఎం.జగ్గుబాబు ఎంపీడీఓ బి.ఎస్.ఎన్.కె.పట్నాయక్, ఐకేపీ ఏపీఎం శ్రీనివాసరావు పంచాయతీరాజ్ ఏఈ ఆలీ పాల్గొన్నారు.

త్వరగా నిర్మాణాలను పూర్తిచేయండి



గజపతినగరం రూరల్: లబ్ధిదారులతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి రమేష్

గజపతినగరం రూరల్: ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి రమేష్ లబ్ధిదారులకు సూచించారు. మండలంలోని కొత్తబగ్గాం గ్రామంలో శనివారం హౌసింగ్‌డే నిర్వహించారు. ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని చెప్పారు. ఎంపీడీఓ కొవ్వాడ కిశోర్‌కుమార్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాల పరిశీలన



వంటకాలను రుచిచూస్తున్న ప్రత్యేకాధికారి ఉమాశంకర్, ఎంపీపీ ప్రమీల

గుర్ల: పాలవలస హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాలను ఎంపీపీ పొట్నూరు ప్రమీల, మండల ప్రత్యేకాధికారి ఉమాశంకర్ శనివారం పరిశీలించారు.అనంతరం సఖికార్యక్రమంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఎంపీడీఓ కల్యాణి, వైఎస్సార్‌సీపీ నాయకుడు సన్యాసినాయుడు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలతో జీవితం నాశనం



విద్యార్థులతో కలిసి ర్యాలీ చేస్తున్న సీఐ తిరుపతిరావు

గంట్యాడ: జీవితాన్ని నాశనం చేసే మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని రూరల్ సీఐ టి.వి.తిరుపతిరావు తెలిపారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై మండలంలోని రామవరంలో హైస్కూల్ విద్యార్థులతో కలిసి శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెచ్ఎం వెలమలశ్రీనివాసరావు, ఎస్ఐ కిరణ్‌కుమార్ నాయుడు పాల్గొన్నారు.

మాతృ మరణాలు తగ్గించడమే లక్ష్యం

జామి: మాతృ మరణాలు తగ్గించడమే సహేలి గ్రూపు లక్ష్యమని జామి పీహెచ్‌సీ వైద్యాధికారి భాగ్య రేఖ తెలిపారు. మండల కేంద్రంలో సహేలి గ్రూపు సభ్యులతో శనివారం సమావేశం నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ గర్భిణులు తరచూ ఆరోగ్య తనిఖీలు చేయించుకోవాలని సూచించారు. వివాహం చేసుకున్న మహిళలతో సహేలి గ్రూపు ఏర్పాటు చేసి, గర్భం దాల్చిన వారు తీసుకోవాల్సి జాగ్రత్తలు సూచిస్తామని వివరించారు.

అవగాహనతో క్యాన్సర్‌ను జయిద్దాం



శృంగవరపుకోట: డిగ్రీ కళాశాలలో అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

శృంగవరపుకోట: క్యాన్సర్ మహమ్మారిని అవగాహనతో జయించవచ్చని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కేశవరావు చెప్పారు. ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై విద్యార్థులకు శనివార అవగాహన కల్పించారు. క్యాన్సర్ నివారణకు తగిన మందులు, టీకాలు, వైద్యం అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ పి.ఓ సంధ్యారాణి మాట్లాడుతూ మద్యం, మాదక ద్రవ్యాలు, ఖైనీ, గుట్కాలు, జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల, వ్యాయామం లేకపోవడం, జీవన సరళి మారడం వల్ల చాలా మంది క్యాన్సర్ బారినపడుతున్నారన్నారు. కళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

వియ్యంపేటలో అవగాహన ర్యాలీ

కొత్తవలస రూరల్: వియ్యంపేట గ్రామంలో స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారులు గోపాలకృష్ణ, సింహాద్రినాయుడు ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది, గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు క్యాన్సర్‌పై శనివారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. క్యాన్సర్ బారిన పడకుండా తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై ప్రజలకు వైద్యాధికారులు అవగాహన కల్పించారు. గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ టి.జయశ్రీ, ఎంపీహెచ్ఈఓ గోవిందరాజులు, తిరుపతిరావు, హెచ్ఎస్ రాము తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత



బొండపల్లి:మాట్లాడుతున్న ఎంపీపీ చలంనాయుడు



వేపాడ: మాట్లాడుతున్న ఎంపీడీఓ పట్నాయక్



చీపురుపల్లిరూరల్: మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి



గజపతినగరం: బాలికోన్నత పాఠశాలలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి రమేష్



మెరకముడిదాం: కేజీబీవీలో అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి



కొత్తవలస: మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి పాపారావు

బొండపల్లి: బాల్య వివాహ వ్యవస్థ నిర్మూలనకు అంతా కృషి చేయాలని ఎంపీపీ చల్ల చలంనాయుడు అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన సఖి గ్రూపుల్లోని సభ్యులైన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, సచివాలయ మహిళా పోలీసులు, ఏఎన్ఎం లు తదితరులతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ బాలికల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని చెప్పారు. రక్తహీనతతో బాధపడుతున్న బాలికలను గుర్తించి వారికి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించాలని సూచించారు. దిశ యాప్‌పై బాలికలు, మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీఓ ఎ.వేదవతి, ఐసీడీఎస్ పీఓ ఉమా భారతి పాల్గొన్నారు.

బాలికల ఆరోగ్యంపై దృష్టి

వేపాడ: కౌమార బాలికల ఆరోగ్యంపై దృష్టి సారించాలని సఖిగ్రూపు సభ్యులకు ఎంపీడీఓ పట్నాయక్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సఖి గ్రూపు సభ్యులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ బాలికల ఆరోగ్య, ఇతర సమస్యలను సఖి గ్రూపు సభ్యులు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. 9 నుంచి 21 ఏళ్ల లోపు ఆడపిల్లలతో సఖి గ్రూపులు ఏర్పా టు చేయాలని సూచించారు. వేపాడ పీహెచ్‌సీ వైద్యాధికారి ధరణి మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఐకేపీ ఏపీఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సఖి గ్రూపుల్లో చేరండి

గజపతినగరం: గ్రామాల్లో 9 నుంచి 21 ఏళ్ల లోపు ఆడ పిల్లలంతా సఖి గ్రూపుల్లో చేరాలని మండల ప్రత్యేక అధికారి రమేష్ సూచించారు. పురిటిపెంట బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు సఖి గ్రూపులు, దిశయాప్‌పై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల ఆరోగ్య, ఇతర సమస్యలకు సఖి గ్రూపులు పరిష్కార వేదికలుగా నిలుస్తాయని చెప్పారు. అలాగే పురిటిపెంట గ్రామ సచివాలయంలో ఎంపీడీఓ కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో సచివాలయ మహిళా పోలీసులు, ఆరోగ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు, సఖి గ్రూపులో చేరిన ఆడపిల్లలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ పీఓ పి.నాగమణి, పురిటిపెంట పంచాయతీ ఈఓ జనార్దనరావు, పురిటిపెంట సర్పంచ్ కొంత్యాన విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఆరోగ్య, విద్యావంతులుగా ఎదగాలి

చీపురుపల్లిరూరల్(గరివిడి): ఆడ పిల్లలు విద్య, ఆరోగ్యవంతులుగా ఎదిగి స్వావలంబన సాధించాలన్న లక్ష్యంతో జిల్లా కలెక్టర్ సూర్యకుమారి 'సఖి' కార్యక్రమాన్ని రూపొందించారని గరివిడి మండల ప్రత్యేకాధికారి, పశుసంవర్ధకశాఖ జేడీ వై.వి.రమణ అన్నారు. గరివిడి కేజీబీవీలో ఎంపీడీఓ జి.భాస్కరరావు ఆధ్వర్యంలో సఖి గ్రూపులపై శనివారం అవగాహన కల్పించారు. విద్యతోనే మార్పు సాధ్యమని, ఆడపిల్లలు బాగా చదువుకోవాలని ప్రత్యేక అధికారి సూచించారు. ఆరోగ్య సూత్రాలు, తీసుకోవాల్సిన పౌష్టికాహారం, బాల్యవివాహాలతో కలిగే అనర్థాలు, పలు చట్టాల గురించి వివరించారు. ఐసీడీఎస్ పీఓ రాజరాజేశ్వరి, కేజీబీవీ ఎస్ఓ ధనలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బాలికల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

మెరకముడిదాం: కిశోర బాలికలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేలా చూడడమే సఖి గ్రూపుల లక్ష్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బూటు శ్రీదేవి అన్నారు.స్థానిక కేజీబీవీలో విద్యార్థినులకు సఖి గ్రూపుల ఏర్పాటు ఉద్దేశం, వాటి లక్ష్యాలపై శనివారం అవగాహన కల్పించారు. ఎంపీడీఓ పి.రామకృష్ణ, వైద్యాధికారి అజిత్‌బాబు, స్థానిక సర్పంచ్ బి.కన్నమ్మ, పాఠశాల ప్రత్యేకఅధికారి గౌష్యాబేగం పాల్గొన్నారు.

ధ్యానం,యోగా విశిష్టత వివరించాలి

కొత్తవలస: బాలికలకు ధ్యానం,యోగా విశిష్టతను వివరించాలని మండల ప్రత్యేకాధికారి పాపారావు సఖి గ్రూపు సభ్యులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని సఖి గ్రూపుల్లో సభ్యులైన సచివాలయ మహిళా పోలీసులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది తో శనివారం సమావేశం నిర్వహించారు.అలాగే ఎల్.కోట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కె.రూపేష్ ఆధ్వర్యంలో సఖి గ్రూపు సభ్యులకు అవగాహన కల్పించారు. సీడీపీఓ ఆర్.ఉమాదేవి,ఈఓ పీఆర్‌డీ ధర్మారావు పాల్గొన్నారు.